# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-5 14, అక్టోబరు, 2014

తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సూచనలు, సలహాలు తీసుకుంటామని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు చెప్పారు. సచివాలయంలో మంగళవారం వివిధ పార్టీలకు చెందిన దాదాపు 25 మంది మాజీ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిని కలిశారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి తీసుకుంటున్న చర్యలను వారు ప్రశంసించారు. తెలంగాణ వాటర్ గ్రిడ్, చెరువుల పునరుద్ధరణ తదితర కార్యక్రమాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వారికి వివరించారు. మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు ఈ కార్యక్రమాలపై గ్రామాలలో ప్రచారం చేయాలని, తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి కోరారు. త్వరలో మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం నిర్వహించి సూచనలు, సలహాలు స్వీకరిస్తానని వెల్లడించారు. మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల పెన్షన్ పెంచే విషయాన్ని సానుకూలంగా పరిశీలిస్తానని హామినిచ్చారు. వారికి పూర్తి స్థాయి మెడికల్ రీ ఇంబర్స్‌మెంట్ పథకాన్ని అమలు చేస్తామని వెల్లడించారు. హైదరాబాద్‌లో గృహ వసతి కల్పించాలని విజ్ఞప్తిపై కూడా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.

---

సిపిఆర్ఓ టు సిఎం